## భారత్‌లో 100 మంది ఉద్యోగులను తొలగించిన ఒరాకిల్

టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా సహా పలు కంపెనీలు పెద్ద ఎత్తున లేఆఫ్‌లు ప్రకటించాయి. ఇందులో భాగంగా ఒరాకిల్ కూడా భారత్‌లో ఉద్యోగులను తొలగించింది. పునర్నిర్మాణంలో భాగంగా కంపెనీ భారత్‌లోని 100 మందికి పైగా ఉద్యోగులకు లేఆఫ్‌కు సంబంధించి లేఖలు పంపినట్టు సమాచారం. ఈ తొలగింపులు క్లౌడ్ విభాగంతో పాటు అన్ని విభాగాల్లోని ఉద్యోగులపై ప్రభావం చూపాయి. సంస్థాగత మార్పులలో భాగంగా ఈ తొలగింపు నిర్ణయం తీసుకునాం


www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 11 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :19 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-




### ఆ భూములు తెలంగాణ ప్రభుత్వానికి

# బదలాయించాలి

- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి
- రక్షణశాఖ భూములు తెలంగాణ రాష్ట్రానికి బదలాయించాలని విజ్ఞప్తి
- 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయాలని గడ్కరీని కలిసిన సీఎం
- ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు
- 'యంగ్ ఇండియా' స్కూళ్లకు మద్దతు

దిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. అందులో భాగంగా ఉదయం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం భేటీ అయ్యారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ రాష్ట్రానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమ సమీపంలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్? ప్రాజెక్టు నిలుస్తుందని తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం సోమవారం దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి నిన్న పలువురు కేంద్రమంత్రులను కలిశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రహదారులు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతులు, పనుల వేగవంతంపై కూడా చర్చించారు. "హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు(నార్త్)కు కోసం 90 శాతం భూ సేకరణ పూర్తయింది. దీంతో వెంటనే ఆర్థిక, క్యాబినెట్ అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించండి. ఈ రింగ్ రోడ్డుకు సమాంతరంగా ఆర్ఆర్ఆర్ (సౌత్) పనులు చేపట్టడానికి వీలుగా అన్ని అనుమతులు మంజూరు చేయాలి. శ్రీశైలంతో హైదరాబాద్‌ను అనుసంధానించే మన్ననూర్-శ్రీశైలం రహదారి అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో ఉంది. అందువల్ల నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలి. ఈ కారిడార్ పూర్తయితే ఏపీలోని కృష్ణపట్నం రేవుతో పాటు మార్కాపురం, కనిగిరి, కంభం, నెల్లూరులకు రాకపోకలు సులువవుతాయి. అలాగే రావిర్యాల-ఆమనగల్లు-మన్ననూర్? నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలి. హైదరాబాద్-మంచిర్యాల మధ్య ఉన్న రాజీవ్ రహదారిపై వాహన - మిగతా3లో




### దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే
- ఈక్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది
- బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే



### ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు

- సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు.
- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.
- మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా

## డ్రోన్ వినియోగంతో మహిళలకు ఉపాధి



- సత్ఫలితాలిస్తున్న నమో డ్రోన్ దీదీ పథకం
- మహిళల ఆర్థిక స్వావలంబన కోసం "నమో డ్రోన్ దీదీ" పథకం
- పథకాన్ని ఉపయోగించుకుని ఉపాధిని, ఆదాయాన్ని పొందుతున్న మహిళలు
- మరింత మందికి శిక్షణ నిచ్చేందుకు ఏర్పాట్లు

హైదరాబాద్

పొదుపుతో ఆకాశమే హద్దుగా రాణిస్తున్న అతివల మరో అడుగు ముందుకు పడింది. సాగులో అన్నదాతకు అధిక పెట్టుబడుల భారాన్ని తగ్గించేందుకు ఎరువుల పిచికారీలో భాగస్వామ్యం కల్పించాలని సర్కారు నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే మహిళల ఆదాయ వనరులు పెంచేందుకు కేంద్రం 'నమో డ్రోన్ దీదీ' పథకాన్ని అమలు చేస్తోంది. రెండేళ్ల క్రితం ప్రయోగాత్మకంగా పలువురు మహిళలకు డ్రోన్ల వినియోగంపై నైపుణ్య శిక్షణ(స్కిల్? ట్రైనింగ్?) ఇవ్వగా ఉపాధిని పొందుతున్నారు. మరికొంతమందికి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. - మిగతా3లో

### దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం...

## పేదలకు అందిస్తాం

- పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారు
- రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడం
- చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయి
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుంది



నల్గొండ

కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు - మిగతా3లో



### ట్రంప్ టారిఫ్‌ల వేళ.. భారత్-రష్యా 'ఎక్సర్‌సైజ్ జాపడ్'

- 16 వరకు భారత్-రష్యా బలగాలు ఆపరేషన్ జాపడ్ పేరిట సంయుక్తంగా సైనిక విన్యాసాలు
- సంప్రదాయ యుద్ధరీతులు, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సరికొత్త వ్యూహాలను మార్పిడి చేసుకుంటాయని భారత రక్షణశాఖ వెల్లడి

### పోటీ పరీక్షల విషయంలో గత ప్రభుత్వ వైఖరినే

## కాంగ్రెస్ కొనసాగిస్తోంది

- రాష్ట్ర ప్రభుత్వం వైఖరి లక్షలాది మంది విద్యార్థుల పాలిట శాపంగా మారింది
- టీజీపీఎస్సీ వ్యవస్థలో ఉన్న లోపాలు బయటకు వచ్చాయి
- నోటిఫికేషన్ విడుదల నుంచి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం వరకు టీజీపీఎస్సీ చాలా లోపాలతో కూడిన విధానాలను అవలంబించింది
- తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు



హైదరాబాద్

గ్రూప్ - 1 పరీక్ష పత్రాలు రీవాల్యుయేషన్ చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి లక్షలాది మంది విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. టీజీపీఎస్సీ వ్యవస్థలో ఉన్న లోపాలు బయటకు వచ్చాయని చెప్పారు. నోటిఫికేషన్ విడుదల నుంచి ప్రశ్నాపత్రాల మూల్యాంకనం వరకు టీజీపీఎస్సీ చాలా లోపాలతో - మిగతా3లో

## జేఈఈ అడ్వాన్స్‌డ్ లేకుండానే.. ఐఐటీలో అడ్మిషన్!

### మరో మూడు రోజులు

## వానలే వానలు

- హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం
- తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం
- హైదరాబాద్‌లో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి కొన్ని చోట్ల కుండపోత వర్షం
- సెప్టెంబర్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు కావడంతో పాటు.. వర్షపాతం కూడా ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు



హైదరాబాద్

ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో ఈ రోజు అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని - మిగతా3లో

# గోవు విశ్వ మానవాళి మనుగడకు ఆధారం



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో బుధవారం రోజున విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు గుండా వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రచార ప్రముఖ్ బాలస్వామి విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ విశ్వహిందూ పరిషత్ గోరక్షక్ ప్రాంత టోలి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ గోవు విశ్వ మానవాళి మనుగడకు ఆధారమని గోవు సంరక్షణ కుటుంబానికి ఆరోగ్యం ఐశ్వర్య సంపద ఎంతో ఉపయోగకరమని గో హత్య మహా పాపమని రాబోయే రోజుల్లో భారత ప్రభుత్వం గోవు కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రతి మండలానికి గోచర భూములను 25 ఎకరాలు తగ్గకుండా ఏర్పాటు చేయాలని గోవులను సంరక్షించేటువంటి రైతులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల 2000 రూపాయలు సంరక్షణ కింద అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు భారతదేశం ప్రపంచ దేశాలకు విశ్వగురుగా మారిందని ఆర్థిక రంగంలో ప్రపంచంలో మూడవ స్థానంలో చేరుతుందని ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిందని ప్రపంచానికి హిందూ శక్తిని బాహాటంగా ప్రకటించిందని పేర్కొన్నారు అనంతరం మండల గో రక్షక్ మండల ప్రముఖ్ గా దేవులపల్లి నవీన్ ను ప్రకటించారు ఈ కమిటీలో నూతన కార్యవర్గ సభ్యులు జమ్మికుంట సహ ప్రముఖ్ బోళ్ల బత్తిని సాయి ప్రకాష్ సంపర్క ప్రముఖ్ పల్లి శ్రీనివాస్ విజ్ఞాన పరిరక్ష ప్రముఖ్ పాలిక్ నిరూప్ విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్ ప్రకటించారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి కూన మల్లేశం సంఘ పెద్దలు ఎక్కట్టి రఘుత్వం రెడ్డి సంధిలో సారంగపాణి కురిమిళ్ళ అశోక్ డింగరి రవికుమార్ ఇంగిలే ప్రభాకర్ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బచ్చు శివ రమేష్ ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్ హెచ్ ఆర్ సి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

-హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య

-రాష్ట్ర కమిటీ సభ్యులుగా దుంద్ర కుమార్ యాదవ్

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా తాటికంటి రవికుమార్ నియామకం



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కమలాపూర్ :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై సంస్థ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా పరిపాలన సాగాలని కమ్యూనిటీల పేరుతో ఏర్పడిన విద్యావ్యవస్థలను రద్దు చేయాలని కామన్ విద్యా విధానం రూపొందించి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ అమలు చేసి న్యాయం చేయాలని ఆయన సూచించారు. దేశ సంపదను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే అవినీతి, అక్రమార్కులను కఠినంగా శిక్షించే చట్టాలు రావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు నిర్వహించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే బాధ్యతను జాతీయ మానవ హక్కుల కమిటీ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ వ్యక్తులు శక్తులుగా తమ వ్యక్తిత్వాన్ని నాయకత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పలువురికి నియామకాలు అందించారు.

**రాష్ట్ర కమిటీ సభ్యులుగా: దుంద్ర కుమార్ యాదవ్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ**


అధ్యక్షులుగా: తాటికంటి రవికుమార్ ఉపాధ్యక్షులుగా: సంగెం రాజేందర్ నాంపల్లి వీరేశం ప్రధాన కార్యదర్శిగా: వేల్పుల మహేందర్ సంయుక్త కార్యదర్శిగా: మేరుగు సురేష్ గౌడ్ శిల్పాక నరేష్ ప్రచార కార్యదర్శిగా: బూర ముక్తేశ్వర్ అధికార ప్రతినిధిగా: జోగుల సంపత్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులుగా: ఇప్పకాయల రాధాకృష్ణ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులుగా: బొల్లెపల్లి రాజ్ కుమార్ గణపురం మండల అధ్యక్షులుగా: జగన్ తదితరులను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై ఎంతో బాధ్యతతో తమకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పని చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది మంత్రి రాకేష్, స్టేట్ సోషల్ మీడియా టీం సభ్యులు అమృత అశోక్, టేకుమట్ల మండలం అధ్యక్షులు శాస్త్రాల కిరణ్, తెలంగాణ ఉద్యమకాల సంఘం జిల్లా అధ్యక్షులు గట్టయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేకం

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** సెప్టెంబర్ 5వ తేదీని మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంలో, నా జీవితాన్ని మారుస్తూ నన్ను నడిపించిన ఒక మహానుభావ గురువు గురించి గుర్తుచేసుకోవడం నాకు గర్వంగా ఉంది. కె.ఎన్.బి. చారి సర్ నా సైన్స్ టీచర్ (8వ10వ తరగతి). 1980లలో నా కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల, 10వ తరగతి తర్వాత నా చదువు ఆపాలని నా తల్లిదండ్రులు భావించారు. అయితే నా సైన్స్ టీచర్ అయిన చారి సర్ అలా జరగనివ్వలేదు. మా ఊరికి (ఆ కాలంలో విద్యుత్, పోస్టాఫీసు, బస్సు సౌకర్యం ఏమీ లేని దూర గ్రామానికి) ఆయన కిలోమీటర్ల మేర నడిచి వచ్చి, నా తల్లిదండ్రులను ఒప్పించి నా విద్య కొనసాగించేలా చేశారు. అక్కడితో ఆగలేదు. ఆయన నాతో కలిసి కళాశాలకు వెళ్లి, అప్లికేషన్ ఫారమ్ సరిగా నింపేలా చూసుకున్నారు. ఇంగ్లీష్ వ్యాకరణం, తెలుగు నుంచి ఇంగ్లీష్‌కు అనువాదం ఎలా చేయాలో ప్రత్యేకంగా నేర్పించారు. ఇవి నా ఎంఎస్ చదువులో ఎంతో ఉపయోగపడ్డాయి. నా భవిష్యత్తు చదువుల్లో జాగ్రత్తగా చూసుకునే ఒక లెక్చరర్‌కి నన్ను పరిచయం చేశారు. చారి సర్ నాకు కేవలం సైన్స్ మాత్రమే బోధించలేదు ఆయన నా విద్యా ప్రయాణానికి, నా వ్యక్తిత్వానికి ఒక పునాది వేశారు. ఇటీవల నా కొత్త వృత్తి అధ్యాయం మొదలు పెట్టే ముందు, ఆయన ఆశీస్సులు పొందడానికి నేను హైదరాబాద్ నుంచి 200 కి.మీ దూరంలో ఉన్న జమ్మికుంటలోని ఆయన ఇంటికి వెళ్లాను. రాబోయే నెలల్లో, నా జీవితంలో మరింత ప్రేరణనిచ్చిన మరో 8 మంది గురువుల కథలను కూడా పంచుకోవాలని అనుకుంటున్నాను. ఎందుకంటే నాకు, థెరపీలు నిర్మించడం అనేది కేవలం గొప్ప సైన్స్ చేయడమే కాదు, నిస్వార్థంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన ఈ మహానుభావ గురువులను గుర్తుచేసుకోవడం కూడా అంతే ముఖ్యం.




# ఇల్లంతకుంట మండలంలో నిరాధార వృద్ధురాలిపై అధికారుల దృష్టి



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన కళ్లెం అమృతమ్మ భర్త చిన్న రాజిరెడ్డి దాదాపు 10 సంవత్సరాల క్రితం మరణించారు. భర్త మరణించిన తరువాత అమృతమ్మ తన ఇద్దరు కుమారులు కళ్లెం తిరుపతిరెడ్డి, కళ్లెం శ్రీనివాసరెడ్డి నుండి ఎలాంటి ఆదరణ పొందక ఎడ్ల దొడ్డిలో కష్టాల మధ్య జీవనం సాగిస్తున్నారు. ఈ విషయమై అమృతమ్మ గతంలో ఆర్డీవో కార్యాలయానికి ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో ఆర్ఐ నాగరాజు, పోలీస్ కానిస్టేబుల్ రాజేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సూపర్వైజర్ జ్యోతి, సఖి కౌన్సిలర్ పద్మావతి, డి హెచ్ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ కవిత భోగంపాడు గ్రామానికి చేరుకుని అమృతమ్మ నివసిస్తున్న గుడిసెను పరిశీలించారు. తదుపరి అధికారులు ఆమె కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. మహిళా సంక్షేమ శాఖ అమృతమ్మ కి సహాయం అందించేందుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం

## పది రోజుల్లో రైతులకు సరిపడా యూరియా

మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్



**సామాన్యుడు అస్త్రం పెగడపల్లి:** పెగడపల్లి మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ మాట్లాడుతూ ఈరోజు మండలంలోని మూడు పీఏసీఎస్ఏ సెంటర్లకు 40 టన్నులు యూరియా వచ్చిందని రాబోవు 10 రోజులలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో 100 టన్నుల యూరియా పెగడపల్లి మండలానికి తీసుకువచ్చి రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ అడుప తిరుపతి దేశెట్టి లక్ష్మిరాజ్యం నాయకులు పూసల తిరుపతి రమేష్ రెడ్డి హనుమంత రెడ్డి వినోద్ నాయక్ మేక రాయమల్లు తదితరులు పాల్గొన్నారు

## యూరియా బస్తాలను దశలవారీగా కు అందిస్తాం రైతులు అధైర్యపడవద్దు



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట మండలంలోనీ మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు హుజురాబాద్ గుండా సునీత సందర్శించి యూరియా అమ్మకాల సరళని సమీక్షించడం జరిగింది. యూరియా బస్తాలను దశలవారీగా మండలంలోని కు అందించడం జరుగుతుందని రైతులు అధైర్యపడవద్దు అని కోరారు. మన గ్రోమోర్ ఎరువుల దుకాణం లో వేచి ఉన్న రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరిస్తూ నానో యూరియా వైపు మొగ్గు చూపాలని కోరడమైనది. మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ వ్యవసాయ విస్తారని అధికారి రాజేష్ అచ్చుత్ పాల్గొన్నారు

## రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల ఫోరం సమావేశం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎఎంసి ఫోరం డైరెక్టర్ ఝాన్సీ రాణి

మార్కెట్ సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతి పత్రం అందజేసిన ఫోరమ్ సభ్యులు

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హైదరాబాదులోని గడ్డి అన్నారం మార్కెట్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల ఫోరం సమావేశమై, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల సంబంధిత సమస్యల పరిష్కారాలు కోసం మరియు కమలాపూర్ మండల నూతనంగా ఏర్పడ్డ వ్యవసాయ మార్కెట్ అన్ని విధాల అభివృద్ధి కి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఫోరం డైరెక్టర్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ (కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు ఫోరం సభ్యులు పాల్గొన్నారు

## జియావుద్దీన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ టీమ్ భరోసా

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** ఇటీవల మరణించిన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల మరిపల్లిగూడెనికి చెందిన మహమ్మద్ జియావుద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారికి 50 కిలోల బియ్యము ప్రస్తుత అవసరాలకు సరుకులు అందించిన యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో రెక్కల నారాయణరెడ్డి,గట్టు శ్రీధర్, ఎనుగాల బిక్షపతి, హుజురాబాద్ అధ్యక్షుడు బోయిని హనుమాన్ ప్రసాద్,దినేష్,గణేష్ ప్రశాంత్, రాజు,తిరుపతి, రాజేశ్, సురేష్, బెనర్జీ, అఖిల్,కృష్ణ,కార్తీక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ పేద ప్రజలకి మరియు పార్టీ కోసం కష్టపడిన అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య కోసం కొట్లాడుతానని పత్రిక ప్రకటనలో తెలిపారు.

## ఇల్లంతకుంటలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి




**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి. రజక సంఘం మండల అధ్యక్షులు రావుల ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమ చరిత్రలో అజరామరమైన పేరు అని, ఆమె కష్టనష్టాలు భరిస్తూ సామాన్య ప్రజల కోసం పోరాడిన త్యాగం ఎప్పటికీ మరువరాదని పిలుపునిచ్చారు. ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆమె చూపిన దారిలోనే సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగల్ గుండా వైస్ చైర్మన్ కందుల కొమురెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాజీ సర్పంచ్ పొడిటి రామస్వామి మాజీ ఎంపీటీసీ దంసాని విజయకుమార్ స్వామి రావుల పరశురాములు, రావుల శ్రీనివాస్, రావుల అశోక్, ఆ రెల్లి ఓదెలు, రేణిగుంట్ల రవీందర్, కందాల విక్రం, ధంసాని తిరుపతి, పొడిటి వేణు, మాచర్ల రాజయ్య, రావుల రాములు, రావుల కుమారస్వామి, రావుల రాకేష్, ముష్యం మధుసూదన్, రావుల అశోక్ తదితరులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి రజక సంఘం నాయకులు ప్రత్యేక కృషి చేశారు

# ఏఐటియుసి లో చేరిన సింగరేణి ఆర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు

- కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన ఏఐటియుసి
- ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు

**సామాన్యుడి అస్త్రంన్యూస్ గోదావరిఖని :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఏఐటియుసి లో చేరారు. బుధవారం ఏఐటియుసి ఏరియా వర్క్ షాప్ డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి ఆద్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమం లో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం లు పాల్గొని వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని వారు పేర్కొన్నారు. కొన్ని యూనియన్ లు, మా వ్యతిరేకులు ఏఐటియుసి కార్మికుల కు చేసిన సేవలను ఓర్వలేక మారుపేర్లు, విజిలెన్స్ కేసుల బాధితుల సమస్య ను అడ్డం పెట్టుకొని ఏఐటియుసి ఆఫీస్ ముందు ధర్నాలు చేయించి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వ యూనియన్ లకు వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా నిరంతరం కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఎఐటియుసి లో చేరిన ఉద్యోగులను వారు అభినందించారు. ఏఐటియుసి లో చేరిన వారిలో ఎలక్ట్రీషియన్ లు రవి కుమార్, మాతంగి రాంచందర్, శ్యాంసుందర్, శ్రీనివాస రెడ్డి, రమేశ్, రాజనర్స్, ఫిట్టర్ లు హుస్సేన్ ఇస్మాయిల్, కత్తెరసాల, వెల్డర్ లు సాయి చరణ్, టి.శ్రీనివాస్, జనరల్ అసిస్టెంట్ ఏ.అంజయ్య లు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దొంత సాయన్న, బి.శ్రీరాములు, గుర్రం ప్రభుదాస్, దాసరి అనిల్, ఊరడి అంజయ్య, నక్క రాజాలు, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ప్రతినిధులతో సమీక్షా , పథకాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలి

తుమ్మల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ అధ్యక్షులు

**సామాన్యుడి అస్త్రం వలిగొండ :.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల అభివృద్ధి కోసం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ,అధికారులతో పాటు కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ప్రోటోకాల్ లేకున్నా వారు సమీక్ష కార్యక్రమంలో పాల్గొనడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించారు ఇది ప్రజాస్వామ్య దేశం చట్టాలను అతిక్రమించి కాంగ్రెస్ నాయకులు సమీక్ష కార్యక్రమంలో పాల్గొనడం దుర్మార్గమైన చర్య గతంలోనూ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లోను , ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ కార్యక్రమంలోను , రేషన్ కార్డుల పంపిణీ లోను సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలోనూ ఎలాంటి అర్హత లేకున్నా కాంగ్రెస్ నాయకులు వీటిని ప్రారంభించడం జరిగింది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనర్హులు ప్రారంభిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ఉన్నవారికే అధికారులు పంపిణీ కార్యక్రమాలు చేయించాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి హెచ్చరించారు.



# రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ ను వెంటనే మార్చాలి


రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్

**-సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి :** రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ నీ తక్షణమే మార్చాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్ డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండల కేంద్రంలో గుమ్మడి కురుమయ్య అధ్యక్షతన రీజనల్ రింగ్ రోడ్ భూ బాధితులు రైతు సంఘం ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం తెలిపి అక్కడి నుండి ర్యాలీగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు వెళ్లి అనంతరం ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య గార్లు మాట్లాడుతూ... వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని... కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని తెలిపారు. ఇందులో ఎమ్మెల్యే పాత్ర లేకుంటే తక్షణమే భూ బాధిత రైతులను కలిసి వారికి భూ భరోసా ఇచ్చి వారి పక్షాన నేనున్నానని అంటూ బహిరంగంగా ప్రెస్ మీట్ నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఇటి కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య ప్రజాసంఘాల నాయకులు గుమ్మడి కురుమయ్య పిప్పళ్ల శివశంకర్ జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గడిగ వెంకటస్వామి చెన్నంపల్లి మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీను భూ బాధితులు దొడ్డి పరమేష్ ,నరసింహారెడ్డి నీలం యాదయ్య, బండారు రమేష్, వనపర్తి వెంకటేష్, కృష్ణ స్వామి, ధర్మారెడ్డి, రమావత్ రాములు తిరుపతయ్య శ్రీశైలం రాజకుమార్ గౌడ్, కృష్ణ ,జంగయ్య సత్తయ్య చందు నారయ్య జంగయ్య రమేష్ బాబు అంజ్య రామచంద్రయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లందకుంట మండలంలో ఎంపీ నిధులతో బోర్లు ఏర్పాటు



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** ఇల్లందకుంట మండల పరిధిలోని పాతర్లపల్లి, కనగర్తి, సిరిసేడు, సీతంపేట, శ్రీరాములపల్లి గ్రామాల ప్రజల సౌకర్యార్థం మొత్తం 7 బోర్లు ఎంపీ నిధులతో వేయించడం జరిగింది. పాతర్లపల్లి వైకుంఠధామం, కనగర్తి పెద్దమ్మ తల్లి గుడి కోసం కూడా ప్రత్యేకంగా బోర్ వేయించి మోటర్లను అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కృషితో సాఫల్యం సాధించగా, మండల ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, అబ్బిడి చంద్రారెడ్డి, చల్లూరి కుమార్, బైరెడ్డి తిరుపతి రెడ్డి, కొడారి అయ్యప్ప, బైరెడ్డి ప్రణీత్ రెడ్డి, కోడం బిక్షపతి, కోడం సమ్మయ్య, కారోబార్ రామ్ తిరుపతి, రామ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సప్లై పై కేంద్ర ప్రభుత్వం వైఫల్యం



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో గూడెపు సారంగపాణి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సేద్యానికి రైతన్నకు యూరియా సప్లై చేయడంలో బిజెపి ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యం చెందారని విమర్శించారు రైతులను ఇబ్బందుల పాలు చేయడం తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుక అయితే మన రాష్ట్రానికి వచ్చిన వాటా ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సప్లై కావడం పట్ల ఇక నాలుగు లక్షల మెట్రి గుడ్ టన్నుల యూరియా రాకపోవడం బండి సంజయ్ తెప్పించకపోవడం రాష్ట్రంలో రైతులకు ఇబ్బంది కలిగించిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున వారి దురదృష్టం కేంద్రం నుండి యూరియా రాకపోవడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటు అని చెప్పడం జరుగుతుంది ఇదే విధంగా కొనసాగితే కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతంగం పక్షాన బిజెపి నాయకుల ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.

## విద్యుత్ మరమ్మతులు....వాహనాల తరలింపు

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గ పరిధిలోని స్థానిక జిఎం కార్యాలయం నుంచి చౌరస్తా, బి గెస్ట్ హౌస్ చౌరస్తా వరకు విద్యుత్ తీగల (హై టెన్షన్ వైర్లు) మరమత్తు కారణంగా వాహనాలు మరో దారి గుండా తరలింపు చర్యలు చేపట్టినట్లు రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నగరపాలక చౌరస్తా నుంచి మంచిర్యాలకు వెళ్లే భారీ వాహనాలను మళ్లింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మంచిర్యాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు మిలీనియం క్వార్టర్స్ క్రాస్ నుంచి ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, నగరపాలక చౌరస్తా నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రావాల్సిందిగా తెలిపారు. అదేవిధంగా లారీలు, భారీ వాహనాలు ఫ్లైఓవర్ కింది నుంచి ఓసిపి కి పోయే దారి గుండా వెళ్లే మేడిపల్లి చౌరస్తా నుంచి హైవే రోడ్డుకు మళ్లించడం జరిగిందన్నారు. కరీంనగర్ నుంచి మంచిర్యాలకు వెళ్లే ద్విచక్ర వాహనాలు, కార్లు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయం నుంచి గంగానగర్ ఫ్లైఓవర్ మీదుగా మంచిర్యాలకు వెళ్లవలసిందిగా వాహనదారులకు సూచించారు.



## బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే వరకు కేంద్ర ప్రభుత్వంపై మా పోరాటం ఆగదు:

తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు పెరుమండ్ల రమేష్



**-సామాన్యుడి అస్త్రంతలకొండపల్లి :** 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలి, 50శాతం పరిమితిని ఎత్తివేయాలి,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో రోడ్డుపై ధర్నా చేస్తున్నా బీజేపీ పట్టించుకోలేదు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమనే విషయం అర్థమవుతోంది. ప్రత్యేక పార్లమెంట్ సమావేశమై ఏర్పాటు చేయాలి బీసీ బిల్లుపై చర్చ జరగాలి. బీసీ బిల్లుపై రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలి.చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దు, బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు, కేంద్రం నుంచి 3 నెలలుగా ఎలాంటి స్పందన లేదు. ప్రధాని మోడీ బీసీ అని చెప్పుకుంటారు. కానీ బీసీల బిల్లుపై ఎందుకు మాట్లాడటం లేదు. రాహుల్ గాంధీ పోరాటం వల్లే జనగణన లో కులగణన జరుగుతుంది, 42 శాతం బిల్లు ఆమోదం తెలిపే వరకు పోరాటం చేస్తాము, బండి సంజయ్ బిసి బిడ్డ అంటాడు.. ఎందుకు బిల్లు గురించి మాట్లాడటం లేదు.బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలి. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్గా నిలుస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టాడు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్గా సర్వే చేసారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్థారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే . ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నను.బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటమని అనడం సిగ్గుచేటు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు మా పోరాటం ఆగదు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోంది అని తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు పెరుమండ్ల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు

# విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు

**ఉపాధ్యాయులకు శాలవ పూలమాలతో సన్మానం**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**



**సామాన్యుడి అస్త్రం కల్వకుర్తి :** విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదు, విద్యార్థులను జీవితాల్లో వెలుగును నింపే ఉపాధ్యాయులు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయుల దినోత్సవాని ప్రధానోపాధ్యాయురాలు డా, నసీం సుల్తానా అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలతో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేందుకు భోధనోపకరణాలు చాలా ఉపయోగపడతాయన్నారు. సమాజంలో అత్యంత గౌరవప్రదమైనది అందరి మన్ననలు పొందేది ఉపాధ్యాయ ఉద్యోగమేనని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు బడుల్లోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం మండలంలో ఎక్కువ మంది కొత్త ఉపాధ్యాయులే ఉన్నారని వారందరూ ఎంతో ఉత్సాహంగా తమ తమ విధులను నిర్వర్తిస్తున్నారని కొత్తగా వచ్చిన టీచర్లకు కితాబిచ్చారు, ఉపాధ్యాయులు క్రొవ్వొత్తులాంటి వారని, తను కరుగుతూ విద్యార్థి జీవితాల్లో వెలుగును నింపే పవిత్రమైన వృత్తిలో కొనసాగుతు విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలని సూచించారు, విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణించటం జరుగుతుందని. విద్య నేర్పిన గురువును జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని ఆయన కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కేశవులు, శేఖర్ వెంకటరెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీదేవి, ప్రసూన, పూర్ణమా ఆదర్శరావు, చంద్రకళ నాగజ్యోతి, అనితా, శోభారాణి, బాలక్రిష్ణ, లావణ్య, హారిక్రిష్ణ విద్యర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి ఆదాయ వనరులు కీలకం



**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి)**



**సామాన్యుడి అస్త్రం కల్వకుర్తి:** గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఎస్.కె రావ్ ఆడిటోరియంలో 19 రాష్ట్రాలకు చెందిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్ సీనియర్ కన్సల్టెంట్స్ తో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు .గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను,వినోదపు పన్ను, వారాంతపు సంత,వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 64 మంది సీనియర్ కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా, అన్నా దొరై,అజిత్ కుమార్, ఆశాలత, ఉపేందర్ మరియు శ్రీనగర్,జమ్మూకాశ్మీర్, జార?ండ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, చత్తీస్గఢ్ వివిధ రాష్ట్రాల కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

# ఆనాటి వీర తెలంగాణ సయుధ పోరాట స్ఫూర్తితో పోరాటలు చేయాలి




**సామాన్యుడి అస్త్రం జనగామ :** చిల్పూర్ సిపిఎం పార్టీ మండల కమీటి కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజున (చిట్యాల) సాకాలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్బంగా ఐలమ్మ కి ఘనంగా నీవాళ్లు అర్పించిన సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్,మాట్లాడుతూ ఆనాటి వీర తెలంగాణ రైతాంగ ఉద్యమం స్ఫూర్తితో ఈనాడు బీజేపీ రైతుల పైన మూడు నల్లచట్టాలను తీసుకొస్తే ఢిల్లీలోరైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు ఉద్యమం చేసే నల్లచట్టాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేశారు బీజేపీ మెడలు వంచారు సాకాలి ఐలమ్మ గారు దొరలకు అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా దొరా అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది పండించిన పంటనాది తీసుకెళ్లడానికి దొరెవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ మల్లంపల్లి మక్తేధారు ఉత్తమరాజు కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది. కొండల్ రావు తల్లి జయప్రదా దేవి ఐలమ్మకూ భూమి సాగు చేసుకునేందుకు అనుమతి ఇచింది. ఆ భూమిలో నాలుగు ఎకరాలు సాగుచేశారు. పాలకుర్తి పోలీస్ పటేల్ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ సంఘంలో సభ్యురాలు పాలకుర్తి పోలీస్ పటేల్ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకక అయిలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసులో అగ్రనాయకులతో పాటు అయిలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికి న్యాయస్థానంలో తీర్పు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది అయిలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్‌ముఖ్,పోలీస్ పటేల్ ను పిలిపించుకొని, అయిలమ్మ కౌలుకు తీసుకున్న ఉత్తమరాజు జయప్రదా దేవి భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, వండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్‌ముఖ్ పంపాడు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరిలు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఐలమ్మకు అనుకూలంగా తీర్పువచ్చింది. రజాకార్ల ఉపసేనాధిపతి అయిన దేశ్‌ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు. ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఐలమ్మ కుమారులు ముగ్గురు, పాలకుర్తి కమ్యునిష్టు నాయకత్వం ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎరజ్రెండాను వీడలేదు ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధెట్కర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది.గ్రామ కార్యదర్శి పోలు సంపత్, రైతు సంఘం మండల అధ్యక్షులు గద్ద కుమార్, సిపిఎం పార్టీ మండల కమీటి సభ్యులు సాదం శ్రీనివాస్, నారబోయిన బిక్షపతి, ముడిక బీమయ్య, సాదం రాజు, తదితర నాయకులుపాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలి


**- ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్**

**- ఆమనగల్ లో జిల్లా మహా సభల కర పత్రం ఆవిష్కరణ**



**సామాన్యుడి అస్త్రం కల్వకుర్తి :** (ఆమనగల్) టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు. బుధవారం ఆమనగల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా మహా సభల కర పత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడబ్ల్యూజే ఫెడరేషన్ ముందుకు సాగుతుందని అన్నారు. ఈనెల 26వ తేదీన కందుకూరు మండల కేంద్రములోని శుభం గార్డెన్ లో శుక్రవారం ఉదయం ప్రారంభమైయ్యే సమావేశంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు మస్న ఆనంద్, జిల్లా నాయకులు కోట్ల వెంకటేష్, ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్, గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నర్సింహ, సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుస్, నాయకులు చప్పిడి తిరుపతి, తూర్పు శ్రీను, ఇమ్రాన్, రాజు, గిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ కలెక్టరేట్ లో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి అయిలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ:** ఈరోజు జనగామ కలెక్టరేట్ లో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి అయిలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి పాల్గొన్న జనగామ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ ఉల్లెంగుల నర్సింగ్. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మరియు బీసీ సంఘాల నాయకులు తది తరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో సేవా పక్షం జిల్లా కార్యాశాలను నిర్వహించడం జరిగింది



**సామాన్యుడి అస్త్రం జనగామ :** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ సౌడ రమేష్ ఆధ్వర్యంలో సేవా పక్షం జిల్లా కార్యాశాలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు పక్షం రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ ,రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా అలజడలు సృష్టించి భారత జాతి ఐక్యతను దెబ్బతీయాలని విభజించు పాలించు అనే ధోరణి తోటి కుట్రలు పన్నుతున్నారని వీటిని మనం తిప్పి కొట్టాలని దేశ ప్రజలలో జాతీయత భావాన్ని పెంపొందించాలని భారతీయులంతా ఒకేతాటిపైకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలియజేశారు అదేవిధంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఇచ్చిన సేవా కార్యక్రమాలను అన్నిటిని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సేవా పక్షం జిల్లా కన్వీనర్ శశిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు తోకల ఉమారాణి అంజి రెడ్డి నవీన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య పల్లె కుమార్ రంగు రాములు సృజన్ సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ ఈర్ల నవీన్ గారు ,జిల్లా కార్యదర్శులు కేశపురం రవిరాజా ,వల్లలా వెంకటేష్ చౌదరి పల్లి సతీష్ దుంపల సంపత్ , పాండు , మండల అధ్యక్షులు మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ఎత్తడం అంటే తలెత్తుకొని బ్రతకడమే



**సామాన్యుడి అస్త్రం జనగామ :** మోకు కనకా రెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి జనగామ : ఎర్ర జెండా ఎత్తడం అంటే తలెత్తుకొని బతకడమే అని అమరజీవి బొట్టు సంధ్యా సంస్కరణ సభలో మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ బొట్టు సంధ్య ప్రజానాట్యమండలిలో పేదవారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని పాట రూపంలో ప్రజలను ఐక్యం ఐక్యం చేసి ప్రభుత్వాలను ఎండగట్టడంలో ముందు అగ్రభాగంలో ఉండేది బొట్టు సంధ్య అని అన్నారు బొట్టు సంధ్య చిన్న వయసులో ఎర్ర జెండాకు ఆకర్షితులై ప్రజలలో తాను ప్రజా సమస్యల పరిష్కారం కై అనునిత్యం ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీకి కుటుంబానికి అండగా ఉంటూ అకస్మాత్తుగా సంధ్య మరణించడం సిపిఎం పార్టీకి మరియు కుటుంబానికి తీరని లోటు అని అన్నారు ఎర్రజెండా ఉన్నంతకాలం సంధ్య ఉంటుందని సంధ్య ఆశయాలు ముందుకు పోతాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి అహల్య రాపర్తి రాజు మండల కార్యదర్శి బోడ నరేందర్ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ చంద్ర నాయక్ గ్రామ నాయకులు మతోజు రామచక్కం కాస జగన్ తీరబోయిన కొమురయ్య వైశపోయిన సత్తయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు పోరాడి అక్కులు సాధించుకోవాలి




**సామాన్యుడి అస్త్రం జనగామ:** ఇర్రి అహల్య అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఐద్వా కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి జిల్లా అధ్యక్షురాలు ఇరి అహల్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన కార్యక్రమానికి ఐద్వా జనగామ పట్టణ అధ్యక్షురాలు బండ రమాదేవి అధ్యక్షతన సభ నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని అహల్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జనగామ ప్రాంతంలో పాలకుర్తిలో ప్రారంభమైన పోరాటంలో మొట్టమొదటిగా ఐలమ్మ భూ పోరాటంతో ప్రారంభమైందన్నారు ఆనాడు విస్నూరు దొర నిరంకుశపాలనల లో చాకలి ఐలమ్మ తన భూమిలో పండిన పంటను దొర గుండాలు కోసుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఐలమ్మ ఎదురు తిరిగి తన పంటను తాను దక్కించుకోవడం జరిగిందన్నారు మహాసభలో సంఘం సభ్యత్వం తీసుకొని ఎర్రజెండా చేత పట్టి గుండాలను భీమ్ రెడ్డి నరసింహారెడ్డి చెక్కిలం యాదగిరి చల్లా ప్రతాపరెడ్డి రామచంద్రారెడ్డి కమ్యూనిస్టులనాయకత్వన మొట్టమొదటిసారి ఉండాలని తరిమి కొట్టిన చిట్యాల ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయిందన్నారు ఆ పోరాట స్ఫూర్తితో ప్రజల్లో ధైర్యం ఉత్సాహం పెల్లుబికి వెట్టి చాకిరికి అంటరానితనానికి వ్యతిరేకంగ మహిళలని బట్టలు విడిపించి బతుకమ్మలాడించిన విష్ణురు రామచంద్రారెడ్డి దొర కిరాతక పాలనకు వ్యతిరేకంగా నైజాం పాలనకు వ్యతిరేకంగా ఆరోజు కులా మతాలకతీతంగ హిందూ ముస్లింలందరూ అన్ని కులాల వర్గాల ప్రజలందర భూమి బుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధులై పోరాడి అమరులైన వారిత్యాగాల ఫలితంగా ప్రజలకు స్వేచ్ఛ దున్నేవాడికి భూమి హక్కులు వచ్చాయంటే కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఆ పోరాటంలో పాల్గొనని బిజెపి వారు ఆరాటపడుతూ ఈరోజు ముస్లింల నుండి హిందువులకు విముక్తి కలిగిందని పచ్చి అబద్ధాలు చెబుతూ పోరాటాన్నివక్రీకరిస్తున్న బిజెపి అయిలమ్మకు జోహర్లు అర్పించడం సిగ్గుచేటు అన్నారు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా ఇల్లు లేని పేదలు నేటికీ కటిక దరిద్రాన్ని అనుభవిస్తూ జీవిస్తున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వంఅమలు చేయాలన్నారూ వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో పోరాడి పోరాటాలు నిర్వహించి హక్కుల్ని సాధించు కోవాలన్నారు ఈ సభలో హరిద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్ర అనిత కొండ వరలక్ష్మి ఎం ముసిపట్లజయ ఎండి గౌసియా బాల్ మణి శ్రీపతి మమత అండాలు లక్ష్మి దూసరి నాగమణి ఎంపీ గౌసియా పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 67 లక్షల7 వేల772 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన పినపాక శాసన సభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను ఒకటైనటువంటి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణని ప్రభుత్వం ఏర్పడిన కొద్ది గంటల్లోనే అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీని, మహిళలు ఆర్థికంగా బలపడాలి అని వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని తెలియపరిచారు. గత ప్రభుత్వంలో గ్యాస్ సిలిండర్ 1200 రూపాయల పైగా ఉంటే ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. గత ప్రభుత్వం కరెంట్ బిల్లుల మోతని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పేదవాడి నడ్డి విరిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడు న్యాయం జరిగే విధంగా ఆలోచించి 200 యూనిట్ల కరెంటు గృహ జ్యోతి పథకం కింద అందుబాటులోకి తీసుకోవడం జరిగింది. గత పది ఏళ్ల ఏలుబడిలో కొత్త రేషన్ కార్డులను ఇవ్వకుండా యావత్ తెలంగాణ ప్రజలను మోసపరిచినది గత ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒకరి రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిది. రేషన్ కార్డు ఉన్న వారికి ఒక్కరికి నెలకు 6 కేజీల సన్నబియ్యాన్ని ఇచ్చి పేదవాడి కడుపు నింపుతున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. రైతులకు, రైతు కూలీలకు మహోన్నతమైన పరకాలను అమ్ములు పరుస్తున్న ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం. ఇలా రానున్న రోజుల్లో ఇంకెన్నో ముహూర్తరమైన పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శప్రాయంగా నిలబెట్టేందుకు అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియపరచిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, మండల మైనారిటీ అధ్యక్షుడు రహీం పాషా, మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఇసుక బజార్ఇసుక దోపిడీని అరికట్టేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఇసుక బజార్ లను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల :** ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని అందుకుగాను సాండ్ బజార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వాణినగర్ లో ప్రభుత్వ ఖానిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ లతోకలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని అందుకుగాను సాండ్ బజార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సాండ్ బజార్ ల ద్వారా ప్రజలకు తేలికగా ఇసుక లభిస్తుందని, స్టాక్ పాయింట్ల వద్ద 800 చెల్లిస్తే ఇసుక ఇంటికే వస్తుందని తెలిపారు.అదేవిధంగా ఇసుక దోపిడీని, దళారీ వ్యవస్థను అరికట్టేందుకు సాండ్ బజార్ లు దోహదపడుతాయని తెలిపారు.స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక తరలించడానికి లారీలు అందుబాటులో ఉంటాయని, ఇవి 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఇదివరకే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాండ్ బజార్ లు ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అవి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు.ఆనంతరం కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూజగిత్యాల ప్రాంతం వారు సాండ్ బజార్ లను సద్వినియోగం కలెక్టర్ బి. సత్యప్రసాద్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో కోరుట్ల, కథలాపూర్, ఇబ్రహీంపట్నం ఏరియాలో మాత్రమే ఇసుక రీచ్ లు ఉన్నందున జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇసుక కొనుగోలు చేయడం భారంగా మారిందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ముడున్నర ఎకరాల్లో ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.స్వంత అవసరలకు ఇసుక ఉపయోగించుకునే వినియోగదారులు స్థానిక ఎమ్మార్వో వద్ద రూ.800 చాలాన రూపంలో చెల్లించి ఇసుక పొందాలని తెలిపారు.రవాణా వాహనాలకు, కూలీలకు అదనపు రూపాయలు వినియోగదారులే చెల్లించాలని తెలిపారు.త్వరలో వెల్గటూర్ మండలంలో ఇసుక బజార్ ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉచితంగా ఇసుక లభిస్తుందని తెలిపారు.అనుమతులు లేని ఇసుక అక్రమ రవాణపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోజగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిటిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద డ్రైవర్, కండక్టర్ కు గ్రామస్తుల సన్మానం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు శివారు శివారెడ్డి పల్లెలో ప్రయాణికులకు ఊరట లభించింది. ఎన్నాళ్లుగా పల్లె వెలుగు బస్సులు రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఆగకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికైనా వెళ్లాలంటే రోడ్డుపై గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. పలుమార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో ప్రజల్లో ఆవేదన నెలకొంది. ఈ పరిస్థితుల్లో చివరికి పల్లె వెలుగు బస్సును రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఆపిన డ్రైవర్, కండక్టర్ను గ్రామస్తులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికుల సమస్యల పట్ల స్పందించినందుకు వారిని అభినందించారు. గ్రామస్థులు మాట్లాడుతూ చిన్న చిన్న పల్లెలలో ఉన్న ప్రజల ఇబ్బందులను అధికారులు గమనించి చర్యలు తీసుకోవాలి. రిక్వెస్ట్ స్టాప్ వద్ద ఎల్లప్పుడూ బస్సులు ఆగేలా చూడాలి" అని కోరారు.

## కాళేశ్వరం తెలంగాణ రైతుల తలమానికం




**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని తీవ్రంగా విమర్శించారు. మాజీ శాసనసభ్యుడు ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల రక్తం, చెమట, వనరులతో నిర్మించిన చరిత్రాత్మక ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలు పచ్చని పొలాలుగా మారాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ మరమ్మతుల పనులు వాయిదా వేస్తోంది. రైతు బిడ్డల భవిష్యత్తుతో ఆటలాడే హక్కు ఎవరికీ లేదు. వెంటనే ప్రాజెక్టు మరమ్మతుల పనులను ప్రారంభించకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతుంది అని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కోసం, వ్యవసాయం అభివృద్ధి కోసం నిర్మించిన ఈ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్లక్ష్యం వలన చెదిరిపోకుండా చూసుకోవడం ప్రభుత్వ ధర్మం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన మానుకొని ప్రాజెక్టు పనులను తక్షణం పునఃప్రారంభించాలి. లేకుంటే ప్రజా ఆందోళనలు తప్పవు అని రేగా కాంతారావు పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్టు మరమ్మతులపై పారదర్శకత పాటించి, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, కాంట్రాక్టర్ల లబ్ధి కోసం కాకుండా రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## హనుమాన్ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజ

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ పట్టణంలోని తిలక్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి శివ శ్రీ రామగిరి చంద్రకాంతయ్య ఆధ్వర్యంలో ఉదయం నుండి అర్చన, అభిషేక, వస్త్రాలంకణన, పుష్పం ధారణ, అష్టోత్తరాలు, హారతి, ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ వంటి పూజాది కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని చాటిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్ :** భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండలం తేజపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రజక సంఘం సభ్యులతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అండగా ఉంటుంది:

**ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్ ఛార్జ్ జాన్సన్ నాయక్, అనారోగ్యంతో మృతి చెందిన పెంబి మండలంలోని అంకేన గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని జాన్సన్ నాయక్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు బాసర పర్యటన

**ముథోల్ :** బాసర మండలంలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు శ్రీ భోస్లె నారాయణ్ రావు పటిల్ చేత స్వాగతం అందుకున్నారు. మంత్రి బాసరలో వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించి, ట్రిబుల్ ఐటీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం, బాసరలో 30 పడకగదుల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

**నిర్మల్ :** నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన పోరాటాన్ని, భూమికోసం భుక్తి కోసం రజకారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన ఆమె స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. తమ జాతితో పాటు అణగారిన వర్గాలకు చెందాల్సిన ప్రతిఫలాలను ప్రభుత్వం చే అందేలా కృషి చేస్తామని రజక సంఘం మామడ మండల అధ్యక్షుడు ఏటి రాజేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లి రాజేశ్వర్, నర్సరాజు, మామడ రవీందర్, పల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ఆత్మహత్య.. గుక్కపెట్టి ఏడ్చిన చిన్నారులు

**కరీంనగర్ :** ఎల్లారెడ్డిపేటలో రమ్య అనే మహిళ తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన ఆమె ముగ్గురు పిల్లలు, తల్లిని విగతజీవిగా చూసి 'లే మమ్మీ' అంటూ కన్నీరుమున్నీరయ్యారు. కృష్ణహరి, రమ్య దంపతులకు లాస్య(5), ప్రణవ్(6), నిషాల్ (5) సంతానం. రెండేళ్ల క్రితం భర్త కృష్ణహరి దుబాయ్ వెళ్లగా, రమ్య పిల్లలతో కలిసి ఇంట్లో ఉంటోంది. అత్తామామలతో జరిగిన చిన్న ఘర్షణతో మనస్తాపం చెంది రమ్య ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. పిల్లల రోదన చూపరులను కంటతడి పెట్టించింది.

# డ్రోన్ వినియోగంతో మహిళలకు ఉపాధి

-మొదటిపేజీ తరువాయి

నమో డ్రోన్? దీదీ పథకం రెండో విడతగా ఆసక్తి ఉన్న మహిళలను ఎంపిక చేస్తున్నారు. ఇప్పుడు ఉచిత రాయితీ కాకుండా రూ.8 లక్షలు రాయితీ, రూ.2 లక్షలు మండల, గ్రామ సమైఖ్య లోన్?తో పరికరాలను కొనుగోలు చేయనున్నారు. పిచికారీ చేయడం వల్ల వచ్చిన సొమ్ములో సగం ఆపరేటర్, సహాయకుడు తీసుకుంటే మిగిలిన సగం మండల సమాఖ్యకు దక్కనుంది. ఈ ఏడాది కరీంనగర్‌లో 7, జగిత్యాలలో 13, పెద్దపల్లిలో 2, రాజన్న సిరిసిల్లలో 9 చొప్పున పంపిణీ చేసేందుకు లక్ష్యాన్ని నిర్ధారించారు.

ప్రోత్సహించి శిక్షణ ఇచ్చి : గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల్లోని(ఎస్?హెచ్?జీల) మహిళలు అత్యధికంగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పంటల సాగులో ముందుంటున్న ఔత్సాహిక మహిళలకు డ్రోన్ల వినియోగంపై నైపుణ్య శిక్షణ(స్కిల్ ట్రైనింగ్) ఇస్తున్నారు. ఏ రకమైన పంటకు ఎలా పిచికారీ చేయాలి? ఎంత మోతాదులో రసాయన ఎరువుల మిశ్రమం కలపాలనే అంశాలను నేర్పిస్తున్నారు. ప్రయోగాత్మకంగా కొంతమందికి డ్రోన్లను, రూ.10 లక్షల విలువ చేసే పరికరాలను వంద శాతం రాయితీతో పంపిణీ చేయగా ఉమ్మడి జిల్లాలో ఈ శిక్షణను అందిపుచ్చుకుని పురుగు మందు పిచికారీ చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

అరుదైన అవకాశం : సంఘంలో సభ్యురాలిగా చేరి డ్రోన్ ఆపరేటర్‌గా ఎదగడం ఆనందంగా ఉందని డ్రోన్? దీదీ



పథకం కింద శిక్షణ తీసుకున్న ముస్తాబాద్? మండలానికి తన్నీరు శ్రీలత చెప్పారు. రెండేళ్ల క్రితం డ్రోన్ల వినియోగంపై శిక్షణ ఇచ్చి పరికరాలు పంపిణీ చేశారని వివరించారు. పురుగుమందులు పిచికారీ చేస్తూ ఉపాధి పొందుతున్నామని ఆమె అన్నారు. గతేడాది పీఎం మోదీతో సమావేశంలో పాల్గొనే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని శ్రీలత అన్నారు.

"స్వశక్తి సంఘాల మహిళల ఆదాయం రెట్టింపు చేసేందుకు డ్రోన్ పరికరాలు పంపిణీ చేస్తున్నాం. పంటల సాగులో ఆధునిక విధానంతో రైతులకు పెట్టుబడుల ఖర్చు తగ్గుతోంది. కూలీల కొరతతోపాటు సమయం ఆదా అవుతుంది"– శ్రీనివాస్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, పెద్దపల్లి

మహిళల ఆర్థిక స్వావలంబన : డ్రోన్? దీదీ పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత సాధికారత సాధించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఓ వైపు ఉపాధి, మరోవైపు ఆదాయం కూడా లభిస్తుంది. ఇప్పటికే పలువురు డ్రోన్? దీదీలుగా శిక్షణ తీసుకుని రాణిస్తున్నారు. శిక్షణలో భాగంగా డ్రోన్?ను ఏవిధంగా ఉపయోగించాలనే దానితో పాటు పలు అంశాలపై మహిళలకు శిక్షణను ఇస్తున్నారు. మరికొంతమందికి శిక్షణను ఇచ్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# కంటిలో నలుసులా రాజగోపాలరెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై కొంత కాలంగాధిక్కార స్వరం వినిపిస్తున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తనకు మంత్రి పదవి విషయంలో దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడంలేదన్న అభిప్రాయంతో ఉన్నారట ఈ హస్తం సీనియర్ నేత. దాంతో స్వరం పెంచుతున్నట్టు తెలుస్తోంది. ఆలస్యం అయినా ఫర్వాలేదు మంత్రి పదవి వస్తుందివేచి చూసే ఓపిక నాకుందని ఓవైపు అంటూనే సమయం, సందర్భం వచ్చినప్పుడు ఏ మాత్రం వదలకుండా రాష్ట్ర నాయకత్వంపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారాయన. ఈ క్రమంలోనే. తాజాగా రీజినల్ రింగ్ రోడ్డు భూ బాధితులతో సమావేశమైన రాజగోపాల్ రెడ్డి? ఆ సమావేశంలో చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. తన ధిక్కారాన్ని మరో రూపంలోకి మార్చి పోరుబాట ఎంచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. అధికార పార్టీలో ఉండి కూడాప్రభుత్వం మీద పోరాటం కోసం రూట్ మార్చి టాప్ గేర్ వేశారా అనే చర్చ జరుగుతోంది కాంగ్రెస్ పార్టీలో. త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం భూ భాదితుల కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడబోనంటూ గతంలో తన రాజీనామా ఎపిసోడ్‌ని గుర్తు చేస్తున్నారాయన. వ్యక్తిగతంగా నాకు అన్యాయం జరిగినా ఫర్వాలేదుగానీ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు జరిగితే మాత్రం ఊరుకోను, ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోను, రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్



మార్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే.తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగే తాజా అలైన్‌మెంట్‌ను మునుగోడు ఎమ్మెల్యేగా ఎట్టి పరిస్థితుల్లో తాను ఒప్పుకునేది లేదని తేల్చిచెప్తున్నారు రాజగోపాల్‌రెడ్డి. అసలు మొత్తం దక్షిణభాగం అలైన్ మెంట్‌ని మార్చాల్సిందేనన్నది ఆయన లేటెస్ట్ డిమాండ్. అసలు ఎవరిని అడిగి దాన్ని ఆమోదించారని ప్రశ్నిస్తున్నారాయన. స్థానిక రైతుల అభిప్రాయం తీసుకోలేదని, కనీసం దక్షిణ భాగం ఎమ్మెల్యేలతోనైనా ప్రభుత్వ పెద్దలు మాట్లాడారా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు రాజగోపాల్‌రెడ్డి. వ్యవస్థను స్తంభింపజేస్తేనే అలైన్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దిగి వస్తుందని, రైతులకు న్యాయం జరుగుతుందని అనడం ద్వారా తన రూట్ ఏంటో చెప్పకనే చెబుతున్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన వ్యాఖ్యలు భూ బాధితుల్లో ఉత్సాహం నింపుతుండగాహస్తం పార్టీలో మాత్రం కొత్త పంచాయితీకి తెర లేస్తోందన్న అభిప్రాయం బలపడుతోంది. అధికార పార్టీలో ఉండికూడా రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా, భూ బాధితులకు మద్దతుగా రాజగోపాల్ రెడ్డి అండగా నిలబడటం ఒక ఎత్తైతే ఆయన తీసుకున్న స్టాండ్ ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది రాజకీయవర్గాల్లో.ఇది ఒక్క మునుగోడు నియోజకవర్గంతోనే ఆగిపోదని అంటున్నారు అనేక చోట్ల అలైన్ మెంట్ లు మార్చాలని, పరిహారం పెంచాలనే డిమాండ్స్ ఉన్న క్రమంలో తాజాగా రాజగోపాల్ రెడ్డి దూకుడు ఇటు సొంత పార్టీకి ఇరకాటం కావడంతో పాటు అటు ప్రతిపక్షానికి అస్త్రం అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది కాంగ్రెస్ వర్గాల్లో. పైగా? త్రిబులార్ భూ బాధితుల ప్రభుత్వాన్ని స్తంభింపచేయడానికి సిద్ధంగా ఉండాలి, ఎప్పుడు పిలుపునిచ్చినా వేల సంఖ్యలో తరలిరావాలంటూ ఆయన చేసిన కామెంట్స్ మరింత కాకరేపుతున్నాయి. భూ బాధితులతో రాజగోపాల్ రెడ్డి వరసగా మీటింగ్స్ పెడుతుండటంతో రాజు కంటే మొండోడు బలవంతుడన్న సామెతను గుర్తు చేసుకుంటున్నారు జిల్లా వాసులు. ఈ పరిస్థితుల్లో మునుగోడు ఎమ్మెల్యేని కాంగ్రెస్ పెద్దలు ఎలా డీల్ చేస్తారోనన్నది ఆసక్తికరంగా మారింది.

# హరీష్‌కు రాజకీయ మైలేజ్

**మెదక్ :** పడ్డవాడు ఎప్పుడూ చెడ్డవాడు కాదు.. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి.. ఆ విషయం మరోసారి నిరూపితమైంది. బీఆర్ఎస్ కు నడిపించేది కేసీఆర్.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తండ్రిని, సోదరుడిని ఏమీ అనలేక మధ్యలో ఏ సంబంధం లేని హరీష్, సంతోష్ లను తన రాజకీయ చట్రంలో బంధించి బలి చేయాలనుకుంది కల్వకుంట్ల కవిత.. కానీ నీళ్లు ఏవో, పాలు ఏవో జనాలకు తెలుసు. అందుకే ఇప్పుడు జనాల్లో , సోషల్ మీడియాలో కవిత పలుచన అయిపోయింది.. హరీష్ రావుపై సానుభూతి పొంగిపొర్లుతోంది.బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు కొత్త దిశలోకి మళ్లుతున్నాయి. ముఖ్యంగా కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఊహించని మలుపు తిప్పాయి. హరీష్ రావుపై ఆమె చేసిన ఆరోపణలు బూమరాంగ్ అయి, ఆయనకే అనుకూలంగా మారిన తీరు గమనించదగ్గది.హరీష్ రావు రాష్ట్రంలోనే కాకుండా, తన నియోజకవర్గంలోనూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే 'ట్రబుల్ షూటర్'గా స్థిరమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. పంట నష్టాలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఏవైనా ఆయన ముందుండి పరిష్కరించే తీరు ప్రజల విశ్వాసాన్ని బలపరిచింది. అలాంటి నాయకుడిపై ఆరోపణలు వచ్చినా ప్రజలు వాటిని నమ్మలేకపోయారు. ఈ నమ్మకం ఇప్పుడు హరీష్‌కు అతి పెద్ద బలంగా మారింది.కవిత చేసిన ఆరోపణలు కొత్తవి కావు. ఇంతకుముందు కూడా ఇలాంటివే వినిపించాయి. అందువల్ల ప్రజల దృష్టిలో ఇవి కొత్త వెలుగులు చూపించలేదు. అసలైన ప్రజా సమస్యలతో సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో చేసిన వ్యాఖ్యలుగా ప్రజలు భావించడం వల్ల, అవి ప్రభావం చూపలేదు.ప్రజలు హరీష్ రావుకు సానుభూతి చూపడం వలన కవితకే నష్టం కలిగింది. "హరీష్ రావును ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?" అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఫలితంగా కవితపై నమ్మకం తగ్గిపోగా, ఆమె రాజకీయంగా రక్షణాత్మక స్థితిలోకి వెళ్లిపోయారు.కవిత వ్యాఖ్యల తర్వాత హరీష్ రావు మరింత ప్రజా మద్దతు పొందారు. ఆయన పట్ల ఇప్పటికే ఉన్న సానుకూల దృక్పథం మరింత బలపడింది. రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్టుగా, ఈ సానుభూతి భవిష్యత్తులో ఆయనకు మరింత రాజకీయ బలం చేకూర్చే అవకాశం ఉంది.కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రతికూల ఫలితాన్నే ఇచ్చాయి. హరీష్ రావు ఇమేజ్ దెబ్బతినకపోగా, ఆయనకు ప్రజల్లో మరింత ఆదరణ, సానుభూతి పెరిగింది. ఈ పరిణామం బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలను స్పష్టంగా బయటపెట్టడమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

**హరీష్ పొలిటికల్ శిఖరం**

**మెదక్ :** హైదరాబాదులో, హైదరాబాద్ తర్వాత అంతటి పేరు ఉన్న వరంగల్లో టిమ్స్ లు కనిపిస్తున్నాయి. అవి కేవలం భవనాలు మాత్రమే కాదు.. సమస్త తెలంగాణ ఆరోగ్యానికి సంజీవనిలు. కార్పొరేట్ వైద్యం అనేది తెలియని పేదలకు మెండైన భరోసా ఇచ్చే ఆరోగ్య ఆలయాలు. వాస్తవానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఉంటే.. అవి ఇప్పటికే ప్రారంభమయ్యేవి.. తెలంగాణ ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పించేవి. ప్రభుత్వం మారింది. నాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎంతో గొప్ప ఆశయంతో సంకల్పించిన టిమ్స్ లు ఎక్కడికి అక్కడే ఆగిపోయాయి. హరీష్ రావు సిద్దిపేట రూపురేఖలు మార్చారు. అలాగే ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణకు సరికొత్త దశ దిశ చూపించారు. ఆరోగ్యశాఖను తీసుకున్న తర్వాత అందులో సమూల మార్పులు తీసుకొచ్చారు. ప్రతి జిల్లాలోని ప్రధాన ఆసుపత్రికి సిటీ స్కాన్ వంటి యంత్రాలను సమకూర్చారు. అప్పట్లో సిటి స్కాన్ కోసం వెళ్లాలంటే ఎంజీఎం లేదా హైదరాబాద్ మాత్రమే దిక్కు. ఎక్కడో మారుమూల ఖమ్మం జిల్లాలో కూడా సిటీ స్కాన్ యంత్రాలను అదికూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయించిన ఘనత ముమ్మాటికి హరీష్ రావుది. టీ డయాగ్నస్టిక్స్ ఏర్పాటు హరీష్ రావు మానస పుత్రిక లాంటిది. దానిద్వారా మధుమేహం నుంచి మొదలు పెడితే థైరాయిడ్ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో ఫలితాలు చెబుతున్నారు. తద్వారా రోగులకు సత్వరంగా చికిత్స అందే.. మందులు కూడా లభిస్తున్నాయి. అయితే ప్రస్తుత ప్రభుత్వం హరీష్ రావు మీద కక్షతో టీ డయాగ్నస్టిక్స్ సేవలలో కూడా నిర్లక్ష్యం వహిస్తోంది. ఇటీవల వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రిలో సిటీ స్కాన్ యంత్రం పనిచేయలేదు. కనీసం దానికి మరమ్మతులు చేయించాలని కూడా ఈ ప్రభుత్వానికి లేకపోవడం అత్యంత దారుణమని రోగులు వాపోతున్నారుహరీష్ రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎల్ వో సీ లు విపరీతంగా ఇచ్చేవారు. ప్రభుత్వం మీద భారం పడుతున్నప్పటికీ ఏ ఒక్క ప్రాణం కూడా పోకూడదని తన కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని దీని కోసమే ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో నిమ్స్ ఆస్పత్రిలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి పేషంట్లకు పడకలు దొరికేవి. అర్ధరాత్రి ఏ సమయానికి ఫోన్ చేసినా సరే ఆయన సిబ్బంది అందుబాటులో ఉండేవాళ్లు. దగ్గరుండి బెడ్లు ఏర్పాటు చేయించి.. సత్వర చికిత్స అందించేవారు. ముఖ్యంగా కాలేయం ఇతర సంబంధ వ్యాధులతో బాధపడే వారి కోసం నిమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారంటే అది ముమ్మాటికి హరీష్ రావు చొరవనే. ఇక సీఎంఆర్ఎఫ్ విషయంలో అయితే హరీష్ రావు చరిత్ర సృష్టించారు అని చెప్పుకోవాలి. తన సిద్దిపేట నియోజకవర్గ మాత్రమే కాకుండా తెలంగాణలో అన్ని ప్రాంతాల వారికి కొన్ని సందర్భాల్లో తన పరిధి దాటి మరి సహాయం చేసేవారు. అందువల్లే ఆయనను దేవుడు అని కొనియాడుతుంటారు.. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని చిన్న కోరుకొండిలో స్వామి అనే వ్యక్తి కాలేయ సంబంధ వ్యాధితో మంచాన పడ్డాడు. ఆర్థికంగా కుటుంబం కూడా చితికిపోయింది. ఏం చేయాలో తెలియదు.. ఈ క్రమంలో తనకు తెలిసిన వారి ద్వారా ఆయన కార్యాలయాన్ని సంప్రదించారు. హరీష్ రావు వ్యక్తిగత కార్యదర్శి బీసగోని సిద్ధార్థ ఆ పేషంట్ వివరాలు తెలుసుకున్నారు. వెంటనే నిమ్స్ లోకి పంపించారు. దాదాపు అక్కడ 20 రోజుల పాటు అతడు చికిత్స పొందాడు. ఆ తర్వాత కోలుకున్నాడు. ఇప్పుడు స్వామి తన పనులు తాను చేసుకుంటున్నాడు. అంతేకాదు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటున్నాడు. ఇలాంటివి చెప్పుకుంటూ పోతే ఆరోగ్య శాఖ మాజీ మంత్రి ఘనతలు కోకొల్లలు.రాజకీయ స్వార్థం కోసం.. ఇంకా ఇతర లక్ష్యాల కోసం కొంతమంది హరీష్ రావును విమర్శిస్తూ ఉండవచ్చు. పైశాచిక ఆనందం పొందుతూ ఉండవచ్చు. కానీ పార్టీతో సంబంధం లేకుండా.. వ్యక్తులతో సంబంధం లేకుండా హరీష్ రావును అభిమానిస్తారు. తెలంగాణలో ఏ ప్రాంతానికి వెళ్లిన సిద్దిపేట ప్రజల మాదిరిగానే ఆయనను ఆదరిస్తారు. ఒక నాయకుడు ఈ స్థాయికి వచ్చాడు అంటే కచ్చితంగా అతడు చేసిన మంచి పనులే దీనికి కారణం. ఇలాంటి పనులు హరీష్ రావు చాలా చేశారు. హార్డ్ వర్కింగ్ మినిస్టర్ గా పేరుపొందారు.. ఈ సువిశాల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది మంత్రులయ్యారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. కానీ కొందరు మాత్రమే వాటికి వన్నె తీసుకొచ్చారు. అలాంటివారిలో హరీష్ రావు అగ్రస్థానంలో ఉంటారు. హరీష్ రావు ఒక వ్యక్తిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి.. ఒక వ్యవస్థగా తన పరిణామాన్ని అభివృద్ధి చేసుకున్నారు.

## దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తాం..

-మొదటిపేజీ తరువాయి

లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ – 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## పోటీ పరీక్షల విషయంలో గత ప్రభుత్వ వైఖరినే కాంగ్రెస్ కొనసాగిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

కూడిన విధానాలను అవలంబించిందని ఆరోపించారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఈ తీర్పు ద్వారా వారికి న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. గత భారత రాష్ట్ర సమితి హయాంలో పేపర్ లీకేజీ ఘటనలతో వేలాది మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అదే పరంపరను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు.

## మరో మూడు రోజులు వానలే వానలు

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరికలు జారీ చేసింది. తీరం వెంబడి గంటకు 40 –60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి. ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని, మరింత అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.తూర్పు దిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతుంది. మరోవైపు దక్షిణ ఒడిస్సా సమీపంలోని ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతంలో సగటు సముద్రమట్టం నుండి 4.5 కి.మీ ఎత్తులో చక్రవాక ఆవర్తనం కొనసాగుతుంది. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.రేపు ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక ఈ రోజు, రేపు తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

**హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం**

నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాసింది. అకస్మాత్తుగా భారీ వర్షం మొదలైంది. నగరంలో పలు చోట్ల వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్టలో వర్షం పడుతోంది. గచ్చిబౌలి, కొండాపూర్, షేక్‌పేటలో కుండపోత వర్షం కురిసింది. తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి కొన్ని చోట్ల కుండపోత వర్షం కురిసింది. సెప్టెంబర్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు కావడంతో పాటు.. వర్షపాతం కూడా ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు ఛాన్స్ ఉందని ఐఎండీ వెల్లడించింది. కామారెడ్డి, జనగామ, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీం అసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## ఆ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలి

-మొదటిపేజీ తరువాయి

రద్దీ ఎక్కువగా ఉన్నందున కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారిని మంజూరు చేయండి. సీఆర్ఐఎఫ్ కింద రూ.868 కోట్లతో ప్రతిపాదించిన రహదారుల పనులకు ఆమోదం తెలపండి" అని గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులకు గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ నెల 22న హైదరాబాద్‌లో సమీక్ష : సీఆర్ఐఎఫ్ పనులకు వారంలోపు అనుమతులు ఇస్తాం. భారత్ ఫ్యూచర్ సిటీ–అమరావతి–బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి సంబంధించి మా శాఖ అధికారులను హైదరాబాద్‌కు పంపుతా. ఈ అంశంపై అధికారులతో ఈ నెల 22న హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహిస్తాం అని గడ్కరీ తెలిపారని సీఎంవో పేర్కొంది. సీఎం రేవంత్ బుధవారం ఉదయం 10 గంటలకు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవనున్నారు.

**'యంగ్ ఇండియా' స్కూళ్లకు మద్దతు**

తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి తాము చేస్తున్న కృషికి మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని జనాభాలో దాదాపు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి రాష్ట్రంలోని 105 అసెంబ్లీ నియోజకవర్గాలలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం నిర్మిస్తుంది.

నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయం : దీనికి అవసరం అయ్యే ఆర్థిక వనరుల సమీకరణకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్?రెడ్డి మంగళవారం ఇక్కడి నార్త్‌బ్లాక్‌లోని ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. "ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయి. మిగతా వాటికి టెండర్లు ముగిశాయి. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నాం. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని అంచనా వేస్తున్నారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పించేందుకు మరో రూ.9 వేల కోట్లు ఖర్చు చేయనున్నాం. వాటిని కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు అవసరమయ్యే నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు.

## బోధన్‌లో ఉగ్ర కలకలం.. వెలుగులోకి సంచలన విషయాలు

**నిజామాబాద్:** బోధన్‌లో ఉగ్రవాదుల కదలికలు కలకలం సృష్టించాయి. పట్టణంలో ఉగ్రవాది ఉంటున్నట్లు సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసులు దాడి చేసిన అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఉగ్రవాది పట్టణంలోని అనీసనగర్‌కు చెందిన డ్యానిష్ అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అతడి నుంచి ఓ తుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. డ్యానిష్ అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సమయంలో కీలక విషయాలు బయటపడ్డాయని పోలీసులు వెల్లడించారు. డ్యానిష్‌కు ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఝార?ండ్‌లోని రాంచిలో బాంబు బ్లాస్టింగ్‌కు కుట్రలు పన్నుతున్నట్లు పేర్కొన్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు బోధన్‌లోని పలు చోట్ల తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్ లేకుండానే.. ఐఐటీలో అడ్మిషన్!



ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా ఏటా లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడుతుంటారు. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీలో సీటు సంపాదించాలని విద్యార్థులు కోరుకుంటారు. ఇంజనీరింగ్ చేయాలనుకునే దాదాపు ప్రతి విద్యార్థి ఐఐటీలో అడ్మిషన్ పొందడం కోసం ప్రయత్నాలు చేస్తుంటారు. ఐఐటీలో సీటు రావాలంటే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ మార్కులు సాధించాల్సి ఉంటుంది. అయితే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ పరీక్షలు రాయకుండానే ఐదుగురు విద్యార్థులు ఐఐటీ అడ్మిషన్ సాధించారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ లేకుండానే ఐదుగురికి విద్యార్థులకు కాన్పూర్ ఐఐటీలో ప్రవేశం లభించినట్టు ఇండియా టుడే వెల్లడించింది. బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (బీఎస్), బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (బీటెక్)లో ఈ ఐదుగురు సీట్లు దక్కించుకున్నారని తెలిపింది. ఒలింపియాడ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగా వీరిని 2025- 26 సెషన్‌కి ఎంపిక చేసినట్టు పేర్కొంది. ఐదుగురు విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్‌లో సీఎస్ఈ ఎంచుకున్నారు. వీరికి సంబంధించిన వ్యక్తిగత వివరాలను కాన్పూర్ ఐఐటీ వెల్లడి చేయలేదు. ఎంపికైన విద్యార్థులలో ఇద్దరు ఇంటర్నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరంకు చెందినవారు. మిగతా ముగ్గురు విద్యార్థులు ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ శిక్షణ శిబిరం నుంచి వచ్చారు. ఒలింపియాడ్‌లో సాధించిన విజయాలు, శిక్షణా శిబిరాలకు హాజరు వంటి అంశాలతో పాటు జేఈఈ అడ్వాన్స్‌డ్స్‌కు సమాన స్థాయి ప్రమాణాలతో వీరిని పరీక్షించారు. ప్రవేశ నిబంధనలకు అనుగుణంగానే వీరికి సీట్లు కేటాయించారు.

**రెగ్యులర్ విద్యార్థుల్లానే..**

ఒలింపియాడ్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు నేరుగా రెగ్యులర్ కోర్సుల్లో చేరతారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులతో కలిసి చదువుతారని అధికారులు వెల్లడించారు. వీరికి ప్రత్యేకంగా విద్యా సహాయం చేయడం అంటూ ఏమీ ఉండదని స్పష్టం చేశారు. అయితే ఒలింపియాడ్ ఎంట్రన్స్.. ఎంపిక చేసిన కొన్ని కోర్సులకు మాత్రమే పరిమితమని తెలిపారు.

**ఒలింపియాడ్ ఎంట్రన్స్ ఈ 5 కోర్సులకు మాత్రమే.**

1. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్
2. మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్
3. ఎకనామిక్ సైన్సెస్
4. బయోలాజికల్ సైన్సెస్ అండ్ బయో ఇంజనీరింగ్
5. కెమిస్ట్రీ

**ఎంపిక ఇలా?**

ఒలింపియాడ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను రాత పరీక్షకు ఎంపిక చేస్తుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ సిలబస్ ప్రకారమే వీరికి రాత పరీక్ష పెడతారు. వీటి ఫలితాలు ఆధారంగా కేంద్ర అడ్మిషన్ల కమిటీ ప్రవేశానికి ఎంపిక చేస్తుంది. మొత్తం ఈ ప్రక్రియ అంతా జేఈఈ అడ్వాన్స్‌డ్స్‌లో అర్హత సాధించిన వారికి సరి సమానంగా ఉంటుందని కాన్పూర్ ఐఐటీ తెలిపింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ విజేతలతో సమానమైన ప్రతిభ ఉన్న ఒలింపియాడ్ విజేతలకు ఐఐటీలో ప్రవేశానికి ప్రత్యామ్నాయ మార్గంగా దీన్ని చెప్పుకోవచ్చు. కాబట్టి తల్లిదండ్రులు ఇక నుంచి ఒలింపియాడ్స్‌పైనా ఫోకస్ చేయాల్సి ఉంటుంది.

**సీఎస్ఈవైపే మొగ్గు**

2025 జాయింట్ ఇంప్లిమెంటేషన్ కమిటీ (జేఐసీ) నివేదిక ప్రకారం 27,285 మంది అభ్యర్థులు తమ ప్రాధాన్యత జాబితాలో ఐఐటి కాన్పూర్‌లో సీఎస్ఈని ఎంచుకున్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 23,254 ప్రాధాన్యతలతో రెండవ స్థానంలో ఉంది. మెకానికల్ ఇంజనీరింగ్ (20,261), సివిల్ ఇంజనీరింగ్ (15,846), కెమికల్ ఇంజనీరింగ్ విత్ పవర్ అండ్ ఆటోమేషన్ (15,758) తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

# భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత



**న్యూఢిల్లీ :** పొరుగు దేశం నేపాల్‌లో నెలకొన్న తీవ్ర రాజకీయ సంక్షోభం ప్రభావం భారత్‌పై పడింది. అవినీతి, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యువత చేపట్టిన హింసాత్మక నిరసనలతో ఆ దేశం అట్టుడుకుతోంది. ప్రజాందోళనల ధాటికి ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారత్ తన సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది.నేపాల్‌లో అశాంతి పెరిగిపోవడంతో ఆ ప్రభావం మన దేశంపై పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. సుమారు 1,751 కిలోమీటర్ల పొడవైన భారత్–నేపాల్ సరిహద్దు వెంబడి హై అలర్ట్ ప్రకటించింది. సరిహద్దు భద్రతా దళమైన సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)తో పాటు ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల పోలీసులు గస్తీని ముమ్మరం చేశారు. “నేపాల్‌లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరిహద్దులో అప్రమత్తత ప్రకటించాం. ఎస్ఎస్‌బీ బృందాలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి” అని ఓ ఉన్నతాధికారి ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు.భద్రతా చర్యల్లో భాగంగా సరిహద్దుల్లో రాకపోకలపై కఠిన ఆంక్షలు విధించారు. ఉత్తర ప్రదేశ్‌లోని గౌరీఫాంటా సరిహద్దు వద్ద నేపాల్ పౌరులను భారత్‌లోకి అనుమతించడం లేదు. అదేవిధంగా, నేపాల్ కూడా భారత పౌరులను తమ దేశంలోకి రానివ్వడం లేదు. అయితే, తమ తమ దేశాలకు తిరిగి వెళ్లే పౌరులకు మాత్రం మినహాయింపు ఇస్తున్నారు. ఈ ఆంక్షల వల్ల పశ్చిమ బెంగాల్‌లోని పానీటంకీ వంటి ప్రాంతాల్లో వందలాది సరుకు రవాణా ట్రక్కులు నిలిచిపోయి వాణిజ్యం స్తంభించింది. భారత విదేశాంగ శాఖ మంగళవారం ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. నేపాల్‌లో ఉన్న భారత పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.

**నేపాల్‌లో అసలేం జరిగింది?**

నిరుద్యోగం, రాజకీయ అస్థిరత, అవినీతి వంటి సమస్యలతో విసిగిపోయిన నేపాల్ యువత, ప్రభుత్వం సోషల్ మీడియాపై నిషేధం విధించడంతో ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చింది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారి, జరిగిన ఘర్షణల్లో 19 మంది పౌరులు, ముగ్గురు పోలీసులు మరణించారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. ప్రధాని ఓలీ రాజీనామా చేసినప్పటికీ శాంతించకపోవడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బుధవారం సైన్యం రంగంలోకి దిగి దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. దీంతో ఖాట్మండు సహా ప్రధాన నగరాలన్నీ నిర్మానుష్యంగా మారాయి.

## ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు..



**న్యూఢిల్లీ :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ ఘన విజయం సాధించారు. ఆయన ఉపరాష్ట్రపతి బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సెప్టెంబర్ 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# ట్రంప్ టారిఫ్‌ల వేళ.. భారత్-రష్యా ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’



ఇంటర్నెట్‌డెస్క్: తాను బెదిరించినా పట్టించుకోకుండా రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే కానీ, భారత్ మాత్రం రష్యాతో ఉన్న తన చిరకాల స్నేహాన్ని కొనసాగిస్తోంది. ఈ తరుణంలో రెండు దేశాలు ‘ఎక్సర్‌సైజ్ జాపడ్’ను నిర్వహిస్తున్నాయి. ఈ రోజు (సెప్టెంబర్ 10) నుంచి 16 వరకు భారత్–రష్యా బలగాలు ఆపరేషన్ జాపడ్ పేరిట సంయుక్తంగా సైనిక విన్యాసాల్లో పాల్గొంటాయి. సంప్రదాయ యుద్ధరీతులు, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సరికొత్త వ్యూహాలను మార్పిడి చేసుకుంటాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. ఇందుకోసం భారత సైన్యానికి చెందిన 65 మందితో కూడిన బృందం మంగళవారం రష్యాకు వెళ్లింది. నిజ్నీ నగరంలోని ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతాయని తెలిపింది. వీటివల్ల ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలు బలోపేతం అవుతాయని, స్నేహబంధం మరింత పటిష్టంగా మారుతుందని పేర్కొంది. పరస్పర సహకారం, విశ్వాసం మెరుగుపడుతుందని వెల్లడించింది. ఇప్పటికే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపై అసహనంగా ఉన్న ట్రంప్.. తన సహాయకుడు పీటర్ నవారోతో భారత్ గురించి ఇష్టారీతిగా మాట్లాడిస్తున్నారు. నవారో వ్యాఖ్యలను ఇప్పటికే ఖండించిన భారత్.. తన ప్రయోజనాలను కాపాడుకునే దిశగానే అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఎస్‌సీఓ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ సమావేశమయ్యారు. ఇద్దరూ కలిసి కారులో ప్రయాణించి, తమ ఆలోచనలను పంచుకున్నారు. వీరిద్దరు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి ఒకే వేదికపై కనిపించారు. ఇది ట్రంప్ అక్కసుకు కారణమైంది. దాంతో ఐరోపా దేశాలు కూడా భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని సూచించారు. మిత్రదేశాలను కట్టడి చేసి.. రష్యాపై ఒత్తిడి తెస్తేనే ఉక్రెయిన్‌లో త్వరగా శాంతి నెలకొంటుందని ఒక అసంబద్ధ ప్రచారానికి తెరతీసిన ట్రంప్.. ఇప్పుడు ఐరోపాను కూడా తోడు తెచ్చుకుంటున్నారు. ఈ ఒత్తిడికి తలొగ్గని భారత్.. రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. అందుకు తాజా పరిణామం ఓ నిదర్శనం.

## సంజయ్ ఆస్తి కోసం కోర్టుకు పిల్లలు

**ముంబై :** దివంగత పారిశ్రామికవేత్త సంజయ్ కపూర్ కి చెందిన సుమారు రూ.30,000 కోట్ల ఆస్తి వివాదం తీవ్రరూపం దాల్చింది. తన ఆస్తి మొత్తం భార్య ప్రియా కపూర్‌కే చెందేలా సంజయ్ కపూర్ రాశారంటూ బయటపడిన వీలునామాను ఆయన మొదటి భార్య, నటి కరిష్మా కపూర్ పిల్లలు కోర్టులో సవాలు చేశారు. ఆ వీలునామా నకిలీదని, దానిని సృష్టించారని వారు ఆరోపించారు. ఈ మేరకు తమ తల్లి ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.సంజయ్ కపూర్ ఆస్తిలో తమకు ఐదో వంతు చొప్పున వాటా ఇప్పించాలని కుమార్తె సమైరా, మైనర్ అయిన కుమారుడు కియాన్ కోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జ్యోతి సింగ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిల్లల తరపున న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ వాదనలు వినిపిస్తూ, “సంజయ్ కపూర్ మరణించిన ఏడు వారాల వరకు ఎలాంటి వీలునామా లేదని ప్రియా కపూర్ చెప్పారు. కానీ జూలై 30న జరిగిన కుటుంబ సమావేశంలో ఉన్నట్టుండి ఓ వీలునామాను బయటపెట్టారు. రిజిస్టర్ కూడా కాని ఈ వీలునామా నకిలీది” అని ఆరోపించారు.ఈ ఆరోపణలను ప్రియా కపూర్ తరపు న్యాయవాది రాజీవ్ నాయర్ తీవ్రంగా ఖండించారు. “ఈ దావాకు విచారణ అర్హతే లేదు. ప్రియా కపూర్ చట్టబద్ధమైన భార్య. విడాకుల కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లిన వారికి ఇప్పుడు ప్రేమ, అభిమానం గుర్తుకొచ్చాయా? భర్త చనిపోయి బాధలో ఉన్న వితంతువుపై ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదు” అని ఆయన వాదించారు. అంతేకాకుండా, ఆర్కే ఫ్యామిలీ ట్రస్ట్ కింద పిల్లలకు ఇప్పటికే రూ.1,900 కోట్ల విలువైన ఆస్తులు అందాయని కోర్టుకు తెలిపారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, వీలునామా కాపీని పిల్లలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. ప్రియా కపూర్‌కు నోటీసులు జారీ చేస్తూ, రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సంజయ్ కపూర్ మరణించిన జూన్ 12 నాటికి ఆయన పేరు మీద ఉన్న చర, స్థిరాస్తుల పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది.గత జూన్ 12న ఇంగ్లండ్‌లో పోలో ఆడుతుండగా సంజయ్ కపూర్ కుప్పకూలి మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణానంతరం మొదలైన ఈ ఆస్తి వివాదం ఇప్పుడు కోర్టుకు చేరడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం



**ఇంటర్నెట్ డెస్క్:** నేపాల్‌లో యువత నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో అక్కడ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా.. దేశాన్ని వీడి భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈ పరిణామాల నడుమ ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లోని పరిస్థితులను ఉటంకిస్తూ.. మన రాజ్యాంగం పట్ల గర్వపడుతున్నట్లు పేర్కొంది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్. చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. ఈక్రమంలోనే రాజ్యాంగాన్ని ప్రస్తావించిన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్.. ప్రజాప్రాముఖ్యం కలిగిన లేదా ప్రజలను ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై సుప్రీం కోర్టు సలహా కోరే హక్కు రాష్ట్రపతికి ఉందన్నారు. “మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం. పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్‌లో పరిస్థితి గమనించండి” అని వ్యాఖ్యానించారు. “అవును.. బంగ్లాదేశ్‌లోనూ” అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందించారు. బిల్లులను నెల రోజులకు పైగా రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆమోదించిన అన్ని బిల్లుల్లో 90 శాతం బిల్లులకు గవర్నర్ నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా కేవలం 20 బిల్లులు మాత్రమే రిజర్వ్‌లో ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు

## దేశవ్యాప్తంగా ‘ఎస్ఐఆర్’కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ




**ఇంటర్నెట్‌డెస్క్:** బిహార్‌లో ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది. అందులోభాగంగా బుధవారం రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో సమావేశం జరపనుంది. ఈ సమావేశంలో ఎస్ఐఆర్‌పై సీనియర్ అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఈ విధానం అమలు విషయాలను ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి పంచుకోనున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఈవోలతో ఇది మూడో సమావేశం. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి.
అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. ఇలాంటి సర్వేను 20ఏళ్ల క్రితం చివరిసారిగా చేశారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛందసంస్థ సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా.. అక్కడ ఈసీ చర్యను ధర్మాసనం సమర్థించింది. రాజ్యాంగం ప్రకారమే ఇది జరుగుతుందని పేర్కొంది.




## శివ కార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్

కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ ఇటీవల 'మదరాసి' మూవీతో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఈ సినిమా బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్లు రాబడుతూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శివకార్తికేయన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. "తమిళ సినిమాలు ఆ నంబర్‌కి చేరువలోకి ఉన్నాయని నేను అనుకుంటున్నాను. మరికొన్నేళ్లలో రూ. 1000 కోట్లు కలెక్షన్లు సాధిస్తాయని నమ్ముతున్నాను. చాలా తమిళ చిత్రాలు ఈ మార్క్‌ని అందుకోలేకపోతున్నాయి. స్టోరీలో నాణ్యత లేకపోవడమో లేదా పాన్ ఇండియా సబ్జెక్ట్ కాకపోవడం వల్లనో దీనికి కారణం అనిపిస్తుంది. మూవీ క్వాలిటీ సంగతి పక్కనపెడితే టికెట్ రేట్లు కూడా తమిళనాడులో చాలా తక్కువగా ఉంటాయి. బెంగళూరు ముంబైలో ఉన్నట్లు ఇక్కడ ఉంటే 'జైలర్'కు 800-1000కోట్లు వచ్చి ఉండేవి. అలా అని టికెట్ట్ రేట్లు పెంచమని నా ఉద్దేశం కాదు. మా సినిమాలు ఉత్తరాది ప్రేక్షకుల మనసులు గెలుచుకోవాల్సిన అవసరముందని నా అభిప్రాయం" అని చెప్పుకొచ్చాడు. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. శివకార్తికేయన్‌కు కొందరు సపోర్ట్ చేస్తుంటే మరికొందరు నెగెటివ్‌గా రియాక్ట్ అవుతున్నారు. ఇండరెక్ట్‌గా తెలుగు ఇండస్ట్రీ గురించే మాట్లాడాడని అంటున్నారు.



## క్రిష్-4కు లైన్ క్లియర్.. కానీ

బాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన హృతిక్ రోషన్‌ను త్వరలోనే కొత్త అవతారంలో చూడబోతున్నాం. పాతికేళ్ల కెరీర్లో హీరోగానే కనిపించిన అతను.. తొలిసారిగా దర్శకుడి అవతారం ఎత్తబోతున్నాడు. తాను హీరోగా, తన తండ్రి దర్శక నిర్మాతగా వచ్చిన బ్లాక్ బస్టర్ 'క్రిష్' ఫ్రాంఛైజీలో భాగంగా నాలుగో చిత్రాన్ని స్వయంగా హృతికే డైరెక్ట్ చేయబోతున్నాడు. ఈ ఫ్రాంఛైజీలో తొలి మూడు చిత్రాలు కోయీ మిల్‌గయా, క్రిష్, క్రిష్-3 ఒకదాన్ని మించి ఒకటి హిట్టయ్యాయి. వీటిని డైరెక్ట్ చేసిన రాకేష్ రోషన్ చాలా ఏళ్ల కిందటే క్రిష్-4కు స్క్రిప్ట్ రెడీ చేశాడు. కానీ ఒకవైపు బడ్జెట్ సమస్యలు, మరోవైపు రాకేష్ రోషన్ ఆరోగ్య సమస్యలు ఈ సినిమాకు అడ్డంకిగా మారాయి. క్యాన్సర్ నుంచి కోలుకున్నాక కూడా ఈ సినిమాను పట్టాలెక్కించడానికి చాలా ప్రయత్నించాడు రాకేష్. కానీ ఆయన వల్ల కాలేదు. హృతిక్ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టాల్సి రావడంతో నిధులు సమకూరలేదు. బడ్జెట్ తగ్గిస్తే సినిమా చెడిపోతుందని రాకేష్ రాజీ పడలేదు. ఈలోపు ఆయనకు వయసు పెరిగి, ఓపిక తగ్గిపోయింది. దీంతో తాను ఆ సినిమాను డైరెక్ట్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు. హృతిక్‌కే బాధ్యతలు అప్పగించేశాడు.




## పొలిటికల్ థ్రిల్లర్ స్టోరీతో 'భద్రకాళి'.. ట్రైలర్ రిలీజ్

తమిళ సంగీత దర్శకుడు కమ్ హీరో విజయ్ ఆంటోని వరసపెట్టి సినిమాలు తీస్తూనే ఉంటాడు. ఈ ఏడాది ఇప్పటికే 'మార్గన్' అనే మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌తో వచ్చాడు. ఇప్పుడు పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జానర్?లో ఓ మూవీ చేశాడు. అదే 'భద్రకాళి'. లెక్క ప్రకారం సెప్టెంబరు 5నే థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ 19వ తేదీకి వాయిదా పడింది. తెలుగు, తమిళంలో ఒకేసారి రిలీజ్ కానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ సాగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తుంటే థ్రిల్లింగ్, పొలిటికల్ అంశాలు కనిపిస్తున్నాయి. సమాజంలోని దుష్టశక్తుల ఆటకట్టించే శక్తివంతమైన వ్యక్తిగా విజయ్ ఆంటోని పాత?్ర ఉండనుందని అర్థమవుతోంది. ఈవారం 'మిరాయ్', 'కిష్కంధపురి' లాంటి తెలుగు చిత్రాలు థియేటర్లలోకి రానున్నాయి. వచ్చే వారం రాబోతున్న 'భద్రకాళి'కి పెద్దగా పోటీ లేదు. మరి ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ఫలితం అందుకుంటుందో చూడాలి?

## చరిత్ర సృష్టించిన అఫ్గన్ ప్లేయర్.. ఆల్‌టైమ్ రికార్డు!

స్పోర్ట్స్

ఆసియా కప్-2025 టోర్నమెంట్‌ను అఫ్గనిస్తాన్ క్రికెట్ జట్టు ఘన విజయంతో ఆరంభించింది. హాంకాంగ్‌ను 94 వికెట్ల తేడాతో చిత్తు చేసి ఈ టోర్నీలో తొలి గెలుపు నమోదు చేసింది. అబుదాబి వేదికగా మంగళవారం మొదలైన ఈ టీ20 ఈవెంట్ తొలి మ్యాచ్‌లో గ్రూప్- 'బి'లో భాగమైన అఫ్గనిస్తాన్- హాంకాంగ్ తలపడ్డాయి. టాస్ గెలిచిన అఫ్గన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుని.. నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 188 పరుగులు సాధించింది. ఓపెనర్ సెదీఖుల్లా అజేయ అర్ధ శతకం (52 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో అద్భుత ప్రదర్శన కనబరచగా.. నాలుగో స్థానంలో వచ్చిన మహ్మద్ నబీ (26 బంతుల్లో 33) ఫర్వాలేదనిపించాడు.

**ఆకాశమే హద్దుగా.. ఇరవై బంతుల్లోనే**

ఇ?క లోయర్ ఆర్డర్‌లో అఫ్గన్ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం ఇరవై బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 21 బంతులు ఎదుర్కొన్న ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. 53 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో రెండు ఫోర్లతో పాటు ఏకంగా ఐదు సిక్సర్లు ఉన్నాయి.

**సూర్య రికార్డు బద్దలు.. సరికొత్త చరిత్ర**

ఈ క్రమంలోనే ఒమర్జాయ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆసియా కప్ టీ20 టోర్నీలో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాడిగా రికార్డు సాధించాడు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించాడు. కాగా ఆసియా కప్-2022 సందర్భంగా సూర్య హాంకాంగ్‌పై 22 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. ఒమర్జాయ్ తాజాగా ఈ రికార్డును బద్దలు కొట్టాడు. అంతేకాదు అఫ్గన్ తరఫున ఫాస్టెస్ట్ టీ20 ఫిఫ్టీ సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.

**కేవలం 94 పరుగులే చేసి..**



ఇదిలా ఉంటే.. అఫ్గన్ విధించిన 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో పసికూన హాంకాంగ్ విఫలమైంది. ఓపెనర్లు జీషన్ అలీ (5), అన్షుమన్ రథ్ (0) నిరాశపరచగా.. నిజఖత్ ఖాన్ (0), కించిత్ షా (6), ఐజాజ్ ఖాన్ (6), ఎషాన్ ఖాన్ (6) పూర్తిగా తేలిపోయారు. ఆఖర్లో ఆయుశ్ శుక్లా 1, అతీక్ ఇక్బాల్ ఒక పరుగుతో అజేయంగా నిలిచారు. ఇక వన్‌డౌన్‌లో వచ్చిన బాబర్ హయత్ 39 పరుగులతో హాంకాంగ్ టాప్ రన్ స్కోరర్‌గా నిలవగా.. కెప్టెన్ యాసిమ్ ముర్తాజా 16 పరుగులు చేయగలిగాడు. అఫ్గన్ బౌలర్ల ధాటికి తాళలేక హాంకాంగ్ బ్యాటర్లు ఇలా పెవిలియన్‌కు వరుస కట్టడంతో.. నిర్ణీత 20 ఓవర్లలో జట్టు తొమ్మిది వికెట్లు నష్టపోయి కేవలం 94 పరుగులు మాత్రమే చేయగలిగింది.

అఫ్గన్ బౌలర్లలో ఫజల్‌హక్ ఫారూఖీ, గుల్బదిన్ నైబ్ రెండేసి వికెట్లు కూల్చగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, కెప్టెన్ రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. బ్యాట్‌తో, బాల్‌తో రాణించి అజ్మతుల్లా ఒమర్జాయ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

ఆసియా టీ20 టోర్నీలో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీలు నమోదు చేసింది వీరే..

అజ్మతుల్లా ఒమర్జాయ్ (అఫ్గనిస్తాన్)- హాంకాంగ్ మీద-20 బంతుల్లో

సూర్యకుమార్ యాదవ్ (ఇండియా)- హాంకాంగ్ మీద- 22 బంతుల్లో

రహ్మనుల్లా గుర్బాజ్ (అఫ్గనిస్తాన్)- శ్రీలంక మీద- 22

## పక్షవాతం.. నొప్పి భరించలేకపోయా: టీమిండియా స్టార్ క్రికెటర్



గత కొన్నాళ్లుగా భారత క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైన పేరు శ్రేయస్ అయ్యర్ పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో మంచి ఫామ్‌లో ఉన్నా ఆసియా కప్-2025 ఆడే టీమిండియాలో అతడికి చోటు దక్కకపోవడమే ఇందుకు ప్రధాన కారణం.

ఇదిలా ఉంటే.. 2022-23 మధ్య కాలంలో శ్రేయస్ ఇంతకంటే గడ్డు పరిస్థితులే ఎదుర్కొన్నాడు. క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డాడన్న కారణంతో భారత క్రికెట్ నియంత్రణ మండలి శ్రేయస్ సెంట్రల్ కాంట్రాక్టును రద్దు చేసింది. అదే సమయంలో ఫిట్‌నెస్ సమస్యలు కూడా అతడిని వెంటాడాయి. నాటి పరిస్థితి గురించి శ్రేయస్ అయ్యర్ తాజాగా మాట్లాడుతూ విస్మయకర విషయాలు వెల్లడించాడు. పక్షవాతం వచ్చింది "ఆ సమయంలో నేను నొప్పితో ఎంతగా విలవిల్లాడానో ఎవరికీ తెలియదు. నా కాలుకు పక్షవాతం వచ్చింది. వెన్నెముకకు సర్జరీ జరిగిన తర్వాత.. నడుములో రాడ్డుతో ఎలా మేనేజ్ చేసుకున్నానో నాకే తెలియదు. ఆ ప్లేస్‌లో ఉన్న నరం కూడా దెబ్బతిన్నది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పారు. ఆ సమయంలో భరించలేని నొప్పి. నా కాలి చిటికిన వేలు వరకు నొప్పి పాకింది. నిజంగా అదొక భయంకర అనుభవం" అని జీక్యూ ఇండియాకు శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. కాగా గాయం నుంచి కోలుకున్న తర్వాత శ్రేయస్ అ?య్యర్ ముంబై తరఫున దేశవాళీ క్రికెట్‌లో తనను తాను నిరూపించుకున్నాడు. అదే విధంగా ఐపీఎల్-2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా టైటిల్ అందించాడు. ఈ క్రమంలోనే టీమిండియాలో పునరాగమనం చేయగా.. బీసీసీఐ అతడి సెంట్రల్ కాంట్రాక్టును పునరుద్ధరించింది. వన్డే వరల్డ్‌కప్-2023లో ఆడిన శ్రేయస్ అయ్యర్ భారత్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

వాటిని మాత్రమే నియంత్రించగలను

అదే విధంగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియాను విజేతగా నిలపడంలో ముఖ్య భూమిక అతడిదే. ఇక ఐపీఎల్-2025లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా, బ్యాటర్‌గా శ్రేయస్ అయ్యర్ గొప్పగా రాణించాడు. జట్టును ఫైనల్‌కు చేర్చాడు. అయినప్పటికీ ఆసియా టీ20 కప్ ఆడే భారత జట్టులో మాత్రం అతడికి చోటు దక్కకపోవడం గమనార్హం. ఈ విషయంపై స్పందిస్తూ.. "నా ఆధీనంలో ఉన్న వాటిని మాత్రమే నేను నియంత్రించగలను. నా నైపుణ్యాలు, బలాలను మరింత మెరుగుపరచుకోవడం మాత్రమే నాకు తెలిసిన పని. అవకాశం వచ్చినప్పుడు రెండు చేతులతో దానిని అందిపుచ్చుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశాడు.

## యూట్యూబర్ సప్నాగిల్ వివాదం.. క్రికెటర్ పృథ్వీ షాకు కోర్టు జరిమానా

యూట్యూబర్ సప్నాగిల్‌తో వివాదం కేసులో టీమ్‌ఇండియా క్రికెటర్ పృథ్వీ షాకు షాక్ తగిలింది. ఆయనకు కోర్టు ఫైన్ వేసింది. సప్నాగిల్ దాఖలు చేసిన పిటిషన్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జూన్ 13న క్రికెటర్ తరఫున న్యాయవాదికి చివరి అవకాశం ఇచ్చినప్పటికీ.. ఆయన ఇంకా స్పందన దాఖలు చేయలేదని పేర్కొంది. ఈ మేరకు రూ.100 ఫైన్ కట్టాలని ముంబై దిండోషి సెషన్స్ కోర్టు ఆదేశించింది. అంతేకాదు, పృథ్వీ షాకు మరో అవకాశం కల్పిస్తూ.. తదుపరి విచారణ డిసెంబరు 16కి వాయిదా వేసింది.



**అసలేం జరిగిందంటే..?**

2023లో ఆంధేరి బార్‌లో పృథ్వీ షా, అతడి స్నేహితుడు అశిష్ యాదవ్‌లు తమతో గొడవ పడ్డారని.. ఇద్దరూ తమపై బేస్‌బాల్ బ్యాటుతో దాడి చేశారని సప్న గిల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరింది. కానీ, పోలీసులు పట్టించుకోలేదు. అయితే.. సప్న అనవసర రాద్ధాంతం చేస్తుందని, తనను కావాలనే ఇరికిస్తోందని షా సైతం ఆమెపై కంప్లైంట్ చేశాడు. దాంతో, సప్న ముంబై కోర్టును ఆశ్రయించింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.